వన మహోత్సవం

జగిత్యాల రూరల్, జూలై 12 : జగిత్యాల రూరల్ మండలంలోని చల్‌గల్, నర్సింగాపూర్ గ్రామాల్లో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ప్రొహిబిషన్, ఎక్సైజ్‌స్టేషన్ జగిత్యాల ఆధ్వర్యంలో 75వ వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఈత మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ రావు, గౌడ సంఘం అధ్యక్షుడు పుల్లి మల్లేశం, సుద్దాల రాజు, పులి నాంపత్తి, శ్రీనివాస్, ఎల్లయ్య, బండి సునీల్, సాయి, కానిస్టేబుళ్లు సంతోష్, కిరణ్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

జగిత్యాల రూరల్, జూలై 12 : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతిరెడ్డి, బీజేపీ పట్టణాధ్యక్షుడు రంగు గోపాల్, నాయకులు దారిశెట్టి గణేశ్, కర్నె నర్సింహారెడ్డి, మల్లయ్య, మోహన్ రెడ్డి, పులి శ్రీధర్, సతీశ్, రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మల్లాపూర్, జూలై 12: హైదరాబాద్‌లో నిరుద్యోగుల సమస్యను కవరేజ్ చేస్తున్న జీ తెలుగు న్యూస్ రిపోర్టర్‌పై పోలీసులు దాడి చేయడం సరికాదని, వెంటనే సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ వీర్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

మేడిపల్లి : వెంకట్రావుపేటలో ఉపాధ్యాయురాలు రజితను సన్మానిస్తున్న జీర్ణ్స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్

మేడిపల్లి, జూలై 12 : భీమారం మండలం వెంకట్రావుపేట ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు సుంకె రజితను శుక్రవారం జీర్ణ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్ శాలువాతో సన్మానించారు. ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శంకర్, లక్ష్మి, ఈశ్వర్‌ను, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు భీమయ్య, అజయ్‌ను శాలువాతో సన్మానించారు. మేడిపల్లి మండలం తొంబర్‌రావుపేట ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగోన్నతిపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడు మిట్టపెల్లి రాజేందర్‌రావును గ్రామస్తులు, విద్యార్థులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాటిపెల్లి జగన్ రెడ్డి, సుధవేని భూమేష్‌గౌడ్, దీపక్, ఉపాధ్యాయురాలు మౌనిక, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లాపూర్, జూలై 12: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను శుక్రవారం మాజీ సర్పంచ్ సరికెల లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఇక్కడ ఉపాధ్యాయులు రాజు, హుస్సేన్, శృతి, సునీత, గణేశ్, సవిత, లహరి, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఈ పాస్ ద్వారానే ఎరువులు అమ్మాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- క్షేత్రస్థాయిలో మక్క పంట పరిశీలన

ఇబ్రహీంపట్నం : సహకార సంఘంలో ఎరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

ఇబ్రహీంపట్నం, జూలై 12 : ఎరువుల దుకాణాల్లో ఈ పాస్ ద్వారా ఎరువుల అమ్మకాలు జరపాలని జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గ్రోమోర్ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి వాణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఎరువుల నిల్వలు మరియు స్టాక్ రిజిస్టార్‌ను, పెస్టిసైడ్ లైసెన్స్, బిల్‌బుక్స్‌ను పరిశీలించారు. కాలంచెల్లిన పురుగు మందులను అమ్మరాదని, నాణ్యత ప్రమాణాలు గల విత్తనాలనే విక్రయించాలని తప్పకుండా రైతులకు రసీదులు ఇవ్వాలన్నారు. అనంతరం గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో మక్క పంటను పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సహకార సంఘంలో సంఘ సభ్యులు కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరన్, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, వ్యవసాయాధికారి దీపిక, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన రైతులకు రసీదు ఇవ్వాలి

మెట్‌పల్లి, జూలై12 : ఎరువులను పూర్తిగా ఈ-పాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని, ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసే రైతులకు తప్పని సరిగా రసీదు ఇవ్వాలని నిర్వాహకులను జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. మెట్‌పల్లిలోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపులను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీలర్‌షిప్‌నకు సంబంధించిన లైసెన్స్, ఎరువుల దుకాణం, గోదాములో ఉన్న నిల్వల వివరాలను స్టాక్‌బోర్డుపై ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ఎరువులకు సంబంధించి ఓ ఫామ్, స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ అన్నింటినీ విధిగా పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, డీఈవో వాణి, ఏవో షాహిద్‌అలీ తదితరులున్నారు.

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

కోరుట్ల, జూలై 12: చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. పట్టణంలోని గంగపేటలో ఉన్న ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులతో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యుత్, తాగునీరు, మరమ్మతుల పనులను పెండింగ్‌లో ఉంచవద్దన్నారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం డిజిటల్ తరగతుల నిర్వహణపై విద్యార్థులను వివరాలు అడిగారు. కలెక్టర్ వెంట ఆర్డీవో ఆనంద్‌కుమార్, జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కిషన్, మండల విద్యాధికారి శశికుమార్, నరేశం, తదితరులున్నారు. అలాగే, పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, డీలర్ లైసెన్స్‌ను పరిశీలించారు. ఇక్కడ ఆర్డీవో ఆనంద్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి వాణి, మండల వ్యవసాయాధికారి నాగమణి ఉన్నారు.

పెళ్లి ఇష్టంలేదని యువతి ఆత్మహత్య

కోరుట్ల, జూలై 12: పట్టణంలోని అల్లమయ్య గుట్ట కాలనీకి చెందిన ఓ యువతి ఇష్టం లేని పెళ్లి సంబంధం తీసుకువచ్చారని మనస్తాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, అల్లమయ్య గుట్ట కాలనీకి చెందిన జన్నారపు రవి-రాజకుమారి దంపతుల ఏకైక కూతురు రుచిత (19)కు ఇటీవల ఓ పెళ్లి సంబంధం కుదిర్చారు. పెళ్లి సంబందం ఇష్టం లేకపోవడంతో మనస్తాపం చెందిన రుచిత శుక్రవారం ఉదయం ఇంటిలో ఎవరూలేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ప్రస్తుతం రుచిత ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. రుచిత తల్లి రాజకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఒంటరితనంతో వివాహిత..

మల్యాల, జూలై 12 : మండలంలోని నూకపల్లి గ్రామంలో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు మల్యాల ఎస్ఐ నరేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, నూకపల్లి గ్రామానికి చెందిన వొల్లపు స్వప్న (35) శుక్రవారం తన ఇంట్లో ఎవరూలేని సమయంలో ఇంట్లో చీరకు ఉరి వేసుకుని మృతి చెందిందన్నారు. స్వప్న భర్త ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లగా ఒంటరితనంతో బాధపడుతుండగా పలుసార్లు స్వప్నను ఓదార్చామని, క్షనికావేశానికి లోనై ఆత్మహత్య చేసుకుందని స్వప్న తండ్రి పరశురాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. సంఘటన స్థలాన్ని పరశీలించి, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

మహిళలకు అవగాహన

జగిత్యాల రూరల్, జూలై 12 : మండలంలోని తాటిపెల్లిలో మహిళా సాధికారత బృందం సభ్యులు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ కార్యక్రమాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా బేటీ బచావో బేటీ పడావో పథకం గురించి, కొత్త చట్టాలు, ఆడపిల్ల ప్రాధాన్యత, బాల్యవివాహ నిరోదక చట్టం, సఖీసేవలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ సాధికారత కేంద్రం టీమ్ కె అశ్విని, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ గౌతమి, సంఘ అధ్యక్షురాలు నర్సమ్మ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానలతో పేదలకు వైద్యం

సారంగాపూర్, జూలై 12 : పల్లె దవాఖానల ఏర్పాటుతో పేదల మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి, తాళ్లధర్మారం గ్రామాల్లో ఎన్‌హెచ్ఎం నిధులు రూ.20 లక్షల చొప్పున రెండు పల్లె దవాఖానల నిర్మాణాలకు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో మండలంలోని 20 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. వన మహోత్సవంలో మొక్కలు నాటారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, నాయకులు నల్లమైపాల్ రెడ్డి, రమ, ఏసుదాసు ఉన్నారు.

జగిత్యాల, జూలై 12 : పచ్చదనం అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం తప్పని సరిగా ఉండాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో వివేకానంద మినీ స్టేడియంలో మున్సిపల్, వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి, వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులున్నారు.

క్రీడా పరికరాల అందజేత

కొడిమ్యాల, జూలై 12 : కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులకు అదే పాఠశాలకు చెందిన బయాలజీ ఉపాధ్యాయుడు మన్మధరెడ్డి రూ. 3,480 విలువ చేసే మూడు వాలీబాళ్లను శుక్రవారం అందజేశారు. ఉపాధ్యాయుడిని ప్రధానోపాధ్యాయుడు విజయేంద్ర, పీడీ బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యాయలు రాజేంద్రప్రసాద్, తిరుపతి రెడ్డి, అంజయ్య, క్రాంతి కుమార్, సంపత్, అఫ్రోజ్, విజయలక్ష్మి, రమాదేవి, విమల, రాజ్‌కుమార్,రయీస్, మోహన్ అభినందించారు.

దంత వైద్య శిబిరం

జగిత్యాల, జూలై 12 : స్థానిక ఓల్డ్ ప్రభుత్వ హైస్కూల్, భవిత పాఠశాల దివ్యాంగ విద్యార్థులకు ఏపీఆర్ డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శైలేందర్ రెడ్డి విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య సందర్శించి డాక్టర్ శైలేందర్ రెడ్డిని అభినందించారు. ఇక్కడ హెచ్ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు, ఆనందరావు, సూర్యప్రకాశ్ పద్మ, మల్లికార్జున్, సంజీవయ్య శ్రీనివాస్,విద్యాదేవి,అరుణ, మునీంద్ర, సురేందర్, హరితలున్నారు.

బోనాల ఉత్సవాల్లో కళాకారుల ప్రతిభ

ప్రశంసా పత్రాలతో కళాకారులు

మారుతీనగర్, జూలై 12 : మెట్‌పల్లి పట్టణంలోని మీనాక్షి కళా సమితికి చెందిన 9 మంది కళాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. జగిత్యాలలో జరుగుతున్న బోనాల జాతరోత్సవాల్లో భాగంగా లక్ష్మీనారాయణ గార్డెన్‌లో మేదని లలితకళాక్షేత్రం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని మీనాక్షి కళా సమితికి చెందిన ఆదిత్య, అక్షర, శ్రీగాయత్రి, వార్షాలి, శ్రీనిధి, హాసిని, విధేయ, హంపిక, సుభీక్ష ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వీరికి నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందించారు.

ఘనంగా బోనాలు

బోనాల్లో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల, జూలై 12 : జిల్లా కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించారు. ఆడపడుచులు బోనాలతో ఆలయం వరకు ర్యాలీ తీశారు. జగిత్యాల జిల్లా ప్రజలు చల్లగుండాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి అన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఆషాఢంలో ఆడబిడ్డలందరూ బోనాల ఉత్సవాలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. గంగమ్మ తల్లి బోనాల పండుగలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి కౌన్సిలర్లు పద్మ సింగరావు, నక్క జీవన్, కాంగ్రెస్ నాయకులు రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

భార్యాబిడ్డలను అప్పగించాలని పోలీసులకు వినతి

తెలంగాణచౌక్, జూలై 12: ప్రకాశం జిల్లాకు చెందిన కృష్ణవేణి అనే మహిళ తన భార్య బిడ్డలకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి, అక్కడ బంధించిందని ఆమె చెర నుంచి తన భార్యాబిడ్డలను విడిపించాలని వెల్గటూర్‌కు చెందిన మల్లేశం పోలీసు అధికారులను వేడుకున్నాడు. కరీంనగరంలోని ప్రెస్ భవన్‌లో శుక్రవారం మాట్లాడుతూ, ప్రకాశం జిల్లా చెందిన కృష్ణవేణి కుటుంబం బాతులు పెంచుతూ వెల్గటూర్ వచ్చి, తమ ఇంటి పక్కనే గుడారాలు వేసుకొని ఉండేవారని తెలిపాడు. తన భార్య భాగ్య, పిల్లలు స్మైలీ, రక్షితతో సన్నిహితంగా మెలిగేవారన్నాడు. ఈ క్రమంలో కృష్ణవేణి తన భార్యకు గత జన్మలో శివుడే భర్తని మనమంతా దైవలోకంలో ఉండే వారమని మాయమాటలు చెప్పి తనతో ప్రకాశం జిల్లా ముత్యాల పాడుకు తీసుకెళ్లిందన్నాడు. తన భార్య పిల్లల కోసం అక్కడికి వెళ్లగా దీనస్థితితో భార్య ఇద్దరు పిల్లలున్నారని తెలిపాడు. తన వెంట భార్యను రావాలని కోరగా, నీవు భర్తవు కావు శివుడే భర్త అని తనతో రావడం లేదన్నాడు. అక్కడ వారికి ఏం జరుగుతుందోనని భయమేస్తుందని రోధించాడు. సీఎం రేవంత్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని భార్యాపిల్లలను తనకు అప్పగించాలని వేడుకున్నాడు. లేకుంటే ఆత్మహత్య తప్ప వేరే మార్గం లేదన్నాడు.

భార్య హత్య కేసులో జీవిత ఖైదు

జగిత్యాల, జూలై 12 : భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు, రూ.6500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎస్ నారాయణ తీర్పు చెప్పారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామానికి చెందిన గంగవ్వకు కొడుకు, కూతురు ఉన్నారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేది. గంగవ్వకు తన భర్త రమేశ్‌కు మధ్య తరచూ గొడవలు జరిగేవి. 2019లో కొడుకు జలంధర్‌ను హత్య చేసిన కేసులో రమేశ్ జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఆ తర్వాత తమ వ్యవసాయ భూమిని సాగు చేయవద్దని, సాగు చేస్తే గంగవ్వ, కూతురిని చంపుతామని రమేశ్‌తోపాటు అతని తండ్రి రాజమల్లు వారిని బెదిరించసాగారు. ఈ క్రమంలో 2022 డిసెంబర్ 18న గంగవ్వ తన కూతురితో దోమలకుంట గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా అక్కడికి వచ్చిన రమేశ్ గంగవ్వను కత్తితో పొడిచి చంపాడు. మృతురాలి కూతురు స్నేహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదవగా, సీఐ రమణమూర్తి కేసు దర్యాప్తు చేశారు. కోర్టు పీపీ, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా విచారించిన న్యాయమూర్తి ఎస్ నారాయణ.. నిందితుడైన నక్క రమేశ్‌పై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదుతో పాటు, రూ.6500 జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.

ఎస్పీని కలిసిన వాకర్స్ సభ్యులు

జగిత్యాల, జూలై 12 : జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్‌ని ధరూర్ క్యాంప్ వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్, ఉపాధ్యక్షుడు గొల్లపెల్లి శేఖర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ గౌడ్, కమటాల రవీందర్, ఊట్కూరి మాధవ రెడ్డి, కొలుగూరి రాజన్న, మాజీ సర్పంచ్ పెండెం రాములు, టీవీఎస్ సతీశ్, తాటిపర్తి అంజి రెడ్డి, బండారి దివాకర్ రావు, సత్యనారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు సన్మానం

జగిత్యాల రూరల్, జూలై 12 : జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డికి లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించడంతో శుక్రవారం కార్యాలయ ఆవరణలో జిల్లా, ఆయా మండలాల పర్యవేక్షకులు, మిత్రులు శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు చౌడారపు గంగాదర్, కోట చక్రధర్, రవీందర్ రావు, శ్రీధర్, వెంకటేశ్వర్ రావు తదితరులున్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

జగిత్యాల, జూలై 12 : మండలంలోని జాబితాపూర్ శ్రీ చైతన్య హైస్కూల్ పాఠశాలలో అగ్నిమాపక సిబ్బంది పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫైర్ ఆఫీసర్ కృష్ణకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులకు ఫైర్‌ఇంజిన్ ఉపయోగాలు, సిలిండర్ మంటలు ఎలా ఆర్పాలి, వ్యక్తులు నీటిలో మునిగినప్పుడు సీపీఆర్ ఎలా చేయాలో చేసి చూపించారు. ఇక్కడ పాఠశాల కరస్పాండెంట్ క్యాతం గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ పూర్ణచందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

ధర్మపురి, జూలై 12 : పట్టణ ప్రజల ఆరోగ్య పరీక్షల కోసం కౌన్సిలర్ వేముల నాగలక్ష్మి-రాజేశ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కొనియాడారు. ధర్మపురి మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ వేముల నాగలక్ష్మి-రాజేశ్ ఆధ్వర్యంలో కరీంనగర్ సన్‌షైన్ దవాఖాన వారి సహకారంతో శుక్రవారం ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని విప్ ప్రారంభించారు. పలువురికి బీపీ, షుగర్, ఈసీజీ, లూడీ ఈకో పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకుడు దినేశ్, కౌన్సిలర్లు పద్మార వీందర్, సంగనబట్ల సంతోషి, అరుణ, వైద్యులు తాటిపాముల సురేశ్, అపూర్వ, శ్రీలత, మేనేజర్లు సంతోష్, వంశీ, మహేందర్ తదితరులున్నారు.

క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఉపేక్షించం

కోరుట్ల, జూలై 12: పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎంఐఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ స్పష్టం చేశారు. పట్టణంలోని కింగ్స్ గార్డన్‌లో శుక్రవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ హైకమాండ్ ఆదేశాలతో కోరుట్ల ఎంఐఎం పార్టీ పట్టణ కమిటీని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో పార్టీ నుంచి పట్టణాధ్యక్షుడు సాబీర్ పాషాను, ప్రధాన కార్యదర్శి అన్వర్ సిద్దిఖీలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో పార్టీ నాయకులు ముజఫార్ అహ్మద్ సజ్జు, భూమయ్య, ముల్లా మసూద్, అమిరొద్దీన్, యునూస్ చాన్, రఫీ, జహంగీర్ అహ్మద్‌చాన్, రహీం, అబ్దుల్ హఫీజ్, షెహబాజ్, మ జహర్ శంసు, హఫీజ్ ఖురేషి ఉన్నారు.

నిధుల మంజూరుపై రాజకీయం తగదు

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- జిల్లాలోని 85 ఆలయాలకు టీటీడీ నిధుల మంజూరు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మారుతీనగర్, జులై 12 : ఆలయాల నిధుల మంజూరుపై రాజకీయాలు చేయడం సరికాదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీ డైరెక్టర్, ప్రస్తుత జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నేతృత్వంలో జిల్లాలోని 85 ఆలయాలకు ఆలయానికి రూ.10లక్షల చొప్పున మంజూరు చేయించిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. టీటీడీ దేవస్థానం పర్యవేక్షణ బృందం ఆయా గ్రామాల్లో ఆలయాలను పరిశీలించి, నిధులను మంజూరు విడుదలకు దేవాదాయ శాఖ అధికారులకు తెలిపింది. ఎన్నికల దృష్ట్యా మంజూరైన నిధులు నిలిచిపోయి, ఇటీవల మంజూరుకు దేవాదాయశాఖ అధికారులకు వచ్చిన ఆదేశాలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మేము మంజూరు చేయించామంటూ సంబంధిత అధికారులను బెదిరించి, ఆ మంజూరు పత్రాలను ఆయా ఆలయాల కమిటీ సభ్యులకు స్థానిక నాయకులతో కలిసి అందజేయడం విడ్డూరంగా ఉందన్నారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని, ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి ఓడిపోవడానికి ప్రధాన కారణం తమ్ముడు కృష్ణారావు చేస్తున్న చిల్లరపనులే అని జువ్వాడి నర్సింగరావు గ్రహించకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గ ప్రజలు హర్షించే విధంగా అభివృద్ధికి పాటుపడాలని హితవుపలికారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, మాజీ ఎంపీపీలు మారు సాయిరెడ్డి, నోముల లక్ష్మారెడ్డి, తోట నారాయణ, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు